# భౌతిక, రసాయన శాస్త్ర బోధనాభ్యసన పథక రచన

## వార్షిక ప్రణాళిక

1. పాఠ్య ప్రణాళికలోని పాఠ్యాంశాలను సంవత్సరం పొడవునా బోధించడానికి తయారు చేసే పథకం?

జ. వార్షిక ప్రణాళిక

2. వార్షిక పథకాన్ని ఎప్పుడు తయారు చేసుకోవాలి?

జ. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే

3. వార్షిక పథకం తయారు చేసేటప్పుడు దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశాలు?

జ. విద్యా సంవత్సరంలో పాఠశాల పని చేసే రోజుల సంఖ్య
సైన్సు బోధనకు కేటాయించిన పీరియడ్ల సంఖ్య
పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే రోజుల సంఖ్య
ప్రత్యేక సెలవు రోజులు
ఉపాధ్యాయులు తీసుకునే సెలవులు

4. వార్షిక పథకంలోని సోపానాలు?

జ. పుస్తకంలోని పాఠ్యాంశాలను కొన్ని యూనిట్లుగా విభజించాలి
ప్రతియూనిట్‌లో సాధించాల్సిన లక్ష్యాలు నిర్ణయించాలి
ఓ యూనిట్‌ను బోధించడానికి అవసరమయ్యే పీరియడ్ల సంఖ్య నిర్ణయించాలి

5. వార్షిక పథకం నమూనాలో ఉండాల్సిన అంశాలు?

జ. పాఠశాల పేరు, విద్యా సంవత్సరం, సబ్జెక్ట్, సబ్జెక్ట్‌కు కేటాయించిన పీరియడ్ల సంఖ్య, తరగతి

6. వార్షిక పథకం ప్రయోజనం?

జ. ఏ నెలలో పూర్తి చేయాల్సిన పాఠ్యాంశాలను ఆ నెలలో పూర్తి చేయవచ్చు.

7. పాఠ్య పుస్తక యూనిట్ల ప్రాముఖ్యాన్ని, పరిధిని, సమయాన్ని బట్టి అవసరమైన వనరులను సమకూర్చుకొని చక్కగా బోధించడానికి అవసరమైన ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

8. బోధనకు ఓ దశని సూచించే ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

SAKSHI

9. విద్యా విధానాల్లో మొదటిది?

జ. వార్షిక ప్రణాళిక

10. పాఠ్య, పాఠ్యేతర విషయాలు పొందు పరిచే ప్రణాళిక?

జ. వార్షిక ప్రణాళిక

11. బోధనా లక్ష్యాలు, స్పష్టీకరణాలు సాధించడం కోసం తప్పనిసరిగా కావాల్సింది?

జ. బోధనా ప్రణాళిక రచన

12. ప్రణాళిక అమలులో మార్గదర్శకత్వం వహించేవి?

జ. లక్ష్యాలు – స్పష్టీకరణ

13. ఉపాధ్యాయుడు ప్రణాళికను సిద్ధం చేయడానికి ముందే నిర్ణయించుకునే అంశాలు?

జ. ఉద్దేశాలు, లక్ష్యాలు

## యూనిట్ పథకం

14. యూనిట్ బోధించడానికి ఆ యూనిట్ లక్ష్యాలు, అభ్యసన కృత్యాలు, బోధనా సామాగ్రి దృష్టిలో ఉంచుకొని తయారు చేసుకునే పథకం?

జ. యూనిట్ పథకం

15. దగ్గరి సంబంధం కలిగిన పాఠ్యాంశాలన్నీ కలిపి ఏమని పిలుస్తారు?

జ. యూనిట్

16. యూనిట్ అనేక పరస్పర సంబంధం కలిగిన అర్థవంతమైన కృత్యాలు, విద్యా లక్ష్యాలను సాధించేందుకు అభ్యసనానుభవాలు కల్గించడానికి అనువైన ప్రవర్తనా మార్పులు తేవడానికి ఉపయోగించే కృత్యాలను కలిగి ఉంటుందని నిర్వచించినవారు?

జ. బాసింగ్

17. విద్యార్థి చూడగల పరస్పర సంబంధం కలిగిన పాఠ్యవిషయం ఉన్న ఓ సమైక్యమైన భాగం యూనిట్ అని పేర్కొంది?

జ. ప్రెస్టన్

18. యూనిట్‌లో ఉండే అంశాలు?

జ. ఓ సమైక్యమైన భాగం

అభ్యసనానుభవాలు, బోధనోపకరణాలను సూచిస్తుంది

సాధించగల ప్రవర్తనా మార్పులను కలిగిస్తుంది

SAKSHI

19. విషయ నిపుణులతో తయారు చేసే యూనిట్?

జ. రిసోర్స్ యూనిట్

20. ఓ యూనిట్ బోధించడానికి మార్గదర్శకమైన సవివరమైన విస్తృతమైన పథకం?

జ. రిసోర్స్ యూనిట్

21. టీచింగ్ యూనిట్‌ను ఎవరు తయారు చేస్తారు?

జ. ఉపాధ్యాయుడు

22. లక్ష్యాలు–స్పష్టీకరణ, విషయ విశ్లేషణ, బోధనా వ్యాసక్తులు, సామగ్రి, మూల్యాంకనం ఉండేది?

జ. యూనిట్ పథకం

23. విషయం పద్ధతి రెండూ కలిగి ఉండే పథకం?

జ. యూనిట్ పథకం

24. యూనిట్ పథకాన్ని ఎప్పుడు తయారు చేసుకోవాలి?

జ. సెలవుల్లో, విరామ సమయంలో

25. యూనిట్ తయారు చేయడంలో సోపానాలు?

జ. 7(సమీక్ష, బోధనా లక్ష్యాలు, విషయ విశ్లేషణ, కృత్యాలు, సామాగ్రి, ఉపయుక్త గ్రంథాలు, మూల్యాంకనం)

26. యూనిట్ స్వభావం, పరిధిని యూనిట్ పథకంలో ఏ సోపానంలో రాయాలి?

జ. సమీక్ష

27. యూనిట్ లక్ష్యాలు ఏ మేరకు సాధించగలిగారో తెలుసుకోవడానికి తోడ్పడేది?

జ. మూల్యాంకనం

28. ఓ నిజమైన బోధనా యూనిట్‌కు విషయంతో ఎంత సంబంధం ఉంటుందో బోధించే సాధనాలతో కూడా అంతే సంబంధం ఉంటుందని పేర్కొన్నవారు?

జ. థర్బర్ అండ్ కొల్లెట్

29. యూనిట్ పథకం అమలుకు సోపానాలు?

జ. 7 ( సన్నాహం, పూర్వజ్ఞానాన్ని తెలుసుకొనుట, ప్రదర్శించుట, అభ్యసన వ్యవస్థీకరణ, సంగ్రహణ పర్చుట, పునశ్చరణ, మూల్యాంకనం)

30. టీచింగ్ యూనిట్ దేని ఆధారంగా తయారు చేయాలి?

జ. రిసోర్స్ యూనిట్

31. యూనిట్ పథకం తయారీలోని మూడో సోపానం?

జ. విషయ విశ్లేషణ

32. యూనిట్ పథకం అమలులోని నాలుగో సోపానం?

జ. అభ్యసన వ్యవస్థీకరణ

## పాఠ్య పథకం

33. విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్ర భావనలను, నైపుణ్యాలను పెంపొందించడానికి తయారు చేసే ఓ సమీక్ష?

జ. పాఠ్య పథకం

34. ఎల్.బి.స్టాండ్ అభిప్రాయం ప్రకారం పాఠ్యపథకం అనేది?

జ. ఓ కార్యాచరణ పథకం

35. పాఠ్య పథకంలో ఉండాల్సిన ముఖ్య అంశాలు?

జ. లక్ష్యాలు, విషయ విశ్లేషణ, బోధనా పద్ధతులు, మూల్యాంకనం

36. పాఠ్యాంశంలోని పదాలు, భావనలు, సూత్రాలు, యదార్థాలు పాఠ్య పథకంలో ఏ శీర్షిక కింద రాసుకోవాలి?

జ. విషయ విశ్లేషణ

37. పాఠ్య పథకం అమలులోని దశలను సూచించినవారు?

జ. హెర్బార్ట్

38. హెర్బార్ట్ సోపానాలు?

జ. పరిచయం/సన్నాహం ప్రవేశం/హాజరుపరచడం పోలిక/సంసర్గం
సాధారణీకరణం వినియోగం/అన్వయం పునర్విమర్శ

39. హాజరు పరచడంలోని సోపానం కిందకు వచ్చే హెర్బార్ట్ సోపానం?

జ. సాధారణీకరణం

40. పాఠ్య పథకంలో ఉండాల్సిన లక్షణం?

జ. లక్ష్యాలు, బోధనాంశాలు, బోధనా పద్ధతులు

## అభ్యసనానుభవాలు

41. విద్యార్థిలో ఎలాంటి జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యాలు పెంపొందుతాయో తెలియజేసేది?

జ. స్పష్టీకరణ

SAKSHI

42. నిర్దిష్ట అభ్యసన ఫలితాలు?

జ. స్పష్టీకరణం

43. పరిశీలించగల, కొలవగల నిర్దిష్ట ప్రవర్తనలుగా వేటిని పేర్కొంటారు?

జ. స్పష్టీకరణలు

44. అభ్యసనం అంటే?

జ. విద్యార్థిలో కలిగే శాశ్వత ప్రవర్తనా మార్పు

45. అభ్యసనా ప్రక్రియలో ప్రవర్తనా మార్పునకు దారి తీసేది?

జ. విషయం

46. అభ్యసించే వారికి, విషయానికి మధ్య పరస్పర చర్యను ఏ విధంగా పిలుస్తారు?

జ. అభ్యసనం

47. అభ్యసన కృత్యాల్లో విద్యార్థి పాల్గొన్నప్పుడు విద్యార్థి పొందేవి?

జ. కొత్తభావాన్ని పొందడం  అవగాహన  అభినందించడం
కొన్ని భావాలను, అనుభవాలను పొందడం

48. ఉపాధ్యాయుడు బోధనలో కల్పించిన కృత్యాల ద్వారా విద్యార్థిలో కలిగే అనుభవాలు?

జ. అభ్యసనానుభవాలు

49. అభ్యసనానుభవాలు ఎన్ని రకాలు?

జ. 2  1. ప్రత్యక్ష అనుభవాలు  2. పరోక్ష అనుభవాలు

50. జ్ఞానేంద్రియాల ద్వారా పొందే అనుభవాలు?

జ. ప్రత్యక్ష అనుభవాలు

51. ఎడ్గార్ డేల్ అనుభవాల శంఖులోని ప్రత్యక్ష అనుభవాలు?

జ. 1. ఉద్దేశపూర్వక ప్రత్యక్ష అనుభవాలు  2. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అనుభవాలు
3. నాటకీకరణ అనుభవాలు

52. నమూనాలు తయారు చేయడం ఏ రకం అనుభవం?

జ. ప్రత్యక్ష అనుభవం

53. డేటా సేకరించడం, విశ్లేషించడం, సాధారణీకరించడం విద్యార్థిలో కల్గించే అనుభవాలు?

జ. ప్రత్యక్ష అనుభవాలు

54. పరోక్ష అనుభవాలకు ఉదాహరణ?

జ. ప్రయోగాల ప్రదర్శన, విజ్ఞాన యాత్రలు

55. చార్ట్‌లు, గ్రాఫ్‌లు, బొమ్మలు–పటాలు గీయడం, నాటకీకరణ వంటివి ఏ అనుభవాలు?

జ. ప్రత్యక్ష అనుభవం

56. ఫోటోలు, మ్యాప్‌లు, నమూనాలు చూడటం, పరిశీలించడం అనేవి?

జ. పరోక్ష అనుభవం

57. అభ్యసన కృత్యాల ద్వారా విద్యార్థిలో కలిగే ప్రభావం?

జ. అభ్యసనానుభవాలు

58. శాస్త్రపరంగా ప్రముఖమైన స్థలాలను, దృగ్విషయాలను చూసిన వారు వివరించినపుడు విద్యార్థిలో కలిగే అనుభవం?

జ. పరోక్ష అనుభవం

59. పోస్టర్స్, కామిక్స్, గ్రాఫ్‌లు వంటి దృశ్య సంజ్ఞలు?

జ. పరోక్ష అనుభవాలు

60. Na, Fe సంకేతాలు చదవడం ఏ అనుభవాలు?

జ. పరోక్ష అనుభవాలు

61. అభ్యసనానుభవాలను పొందడానికి అభ్యసనాకృత్యాల్లో పాల్గొనేది?

జ. విద్యార్థి

62. అభ్యసనానుభవాలను పొందడానికి వనరులుగా వేటిని పేర్కొనవచ్చు?

జ. ఇల్లు, కుటుంబం    సంఘం/సమాజం    తోటి విద్యార్థులు    పాఠశాలు    ప్రసార సాధనాలు

63. విశ్లేషించడం ఏ అనుభవానికి ఉదాహరణ?

జ. ప్రత్యక్ష అనుభవం

64. విషయానికి, అభ్యాసకునికి మధ్య జరిగే పరస్పర ప్రతిచర్యను ఏమంటారు?

జ. అభ్యసనానుభవం

65. పదార్థాలు, స్పెసిమన్‌లను పరిశీలించడం ఏ అనుభవానికి ఉదాహరణ?

జ. ప్రత్యక్ష అనుభవాలుల